నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
వరంగల్ హనుమకొండ
శుక్రవారం 6 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 6, 2023
WARANGAL HANUMAKONDA




ఖిలావరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో సభా వేదికను పరిశీలిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే నరేందర్



హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్‌రాజ్ యాదవ్

# ఓరుగల్లులో నేడు ప్రగతి పండుగ

## మంత్రి కేటీఆర్‌తో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

## గ్రేటర్‌లో ఇప్పటికే సకల వసతులు . మరో రూ.వెయ్యికోట్లతో అభివృద్ధి పనులు

- దూపకుంటలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, మడికొండలో క్వాడ్రెంట్ ఐటీ కంపెనీ ప్రారంభం
- హనుమకొండలో ఐటీ టవర్, రూ.100 కోట్లతో నూతన బస్‌స్టేషన్‌కు భూమిపూజ
- వరంగల్ పశ్చిమంలో బీఆర్‌ఎస్ బహిరంగ సభ.. 'తూర్పు'లో 'సంక్షేమ సభ'
- ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమాలు
- రామన్న పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం, ఎమ్మెల్యే నరేందర్
- గులాబీమయమైన నగరం

- మధ్య పేజీలో

ఓరుగల్లులో నేడు అభివృద్ధి ప్రదాత.. ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ పర్యటనకు సర్వం సిద్ధమైంది. అమాత్యుడు రామన్న చేతులమీదుగా రూ.వెయ్యికోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలను శుక్రవారం పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారయంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. హనుమకొండలో ఐటీ టవర్, రూ. 100 కోట్లతో కొత్త బస్‌స్టేషన్‌కు భూమిపూజ చేయడంతో పాటు మడికొండలో క్వాడ్రెంట్ ఐటీ కంపెనీ, స్మార్ట్ సిటీ పనులు, డిజిటల్ లైబ్రరీ, తూర్పు నియోజవకర్గంలోని దూపకుంటలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ బహిరంగ సభ, తూర్పు నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సభలో పాల్గొంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇబ్బ డి ముబ్బ డిగా ప్రగతి కార్యక్రమాలు ఉండగా ఆయాచోట్ల ఏర్పాట్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, సీపీ ఏవీ రంగనాథ్, గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం పరిశీలించారు.

- వరంగల్, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ ప్రతినిధి) / వరంగల్, (నమస్తే తెలంగాణ)



నగరంలో మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన కటౌట్లు, ఫ్లెక్సీలు





వరంగల్‌లోని దూపకుంటలో ప్రారంభానికి ముస్తాబైన డబుల్ బెడ్‌రూం ఇండ్లు



నడికూడ: తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## కాంగ్రెస్‌వి మోసపూరిత మాటలు

విపక్ష నాయకులను ప్రజలు నిలదీయాలి : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నడికూడలో రూ.2.13కోట్లతో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ నూతన భవనం ప్రారంభం

12

## తండాల సమగ్రాభివృద్ధికి కృషి

- ఏటా కోట్ల రూపాయలతో ప్రగతి పనులు
- గిరిజనుల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- ఎస్టీల వర్గీకరణ పేరుతో రేవంత్‌రెడ్డి కుట్రలు
- ఆదివాసీలు, గిరిజనుల మధ్య చిచ్చు పెట్టేందుకు యత్నం
- తండాల బాటలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీ

12

## బీఆర్‌ఎస్‌తోనే మహిళా సాధికారత

- రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- మహిళలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యం
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

10



ఐనవోలు : మహిళలకు 'గృహలక్ష్మి' మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అరూరి

## వర్ధన్నపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- మీ ఇంటి బిడ్డను మూడోసారి ఆశీర్వదించండి
- తెలంగాణలోనే అందరికీ సమన్యాయం : ఎమ్మెల్యే అరూరి
- మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

12